Series BRH

Code No. **11**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **8** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **15** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minutes time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

## SUMMATIVE ASSESSMENT – II

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* *Maximum Marks : 80*

### భాగం ఎ

**1.** కింది గద్యాంశాన్ని చదివి, ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరైన దానిని ఎన్నుకొని రాయండి : *5×2=10*

ప్రాచీన సాహిత్య ప్రక్రియలలో ముఖ్యమైనది శతక ప్రక్రియ. ఇది కవిత్వ ప్రక్రియ. ప్రధానంగా పద్య రూపానికి సంబంధించినది. సంస్కృతంలో కన్నా తెలుగులోనే శతక సాహిత్యానికి ఆదరణ మెండు. "శతేన శతకం ప్రోక్తమ్". శత సంఖ్య గలది శతకం. నూరు పద్యాలు ఉండి సంఖ్యా నియమంతో వెలువడిన ప్రక్రియ శతకం. తెలుగులో వేమన పద్యాలు వేలు ఉన్నా 'శతకం' అనే వ్యవహారం.

**Series BRH**

**Code No. 11**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- Please check that this question paper contains **8** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **15** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minutes time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

## SUMMATIVE ASSESSMENT – II

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 80*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 80*

### భాగం ఎ

**1.** కింది గద్యాంశాన్ని చదివి, ప్రశ్నల దిగువ ఇచ్చిన సమాధానాల్లో సరైన దానిని ఎన్నుకొని రాయండి : *5×2=10*

ప్రాచీన సాహిత్య ప్రక్రియలలో ముఖ్యమైనది శతక ప్రక్రియ. ఇది కవిత్వ ప్రక్రియ. ప్రధానంగా పద్య రూపానికి సంబంధించినది. సంస్కృతంలో కన్నా తెలుగులోనే శతక సాహిత్యానికి ఆదరణ మెండు. "శతేన శతకం ప్రోక్తమ్". శత సంఖ్య గలది శతకం. నూరు పద్యాలు ఉండి సంఖ్యా నియమంతో వెలువడిన ప్రక్రియ శతకం. తెలుగులో వేమన పద్యాలు వేలు ఉన్నా 'శతకం' అనే వ్యవహారం.

శతక లక్షణాలలో ముఖ్యమైనది మకుటం కలిగి ఉండడం. ఈ మకుటాలు అన్యాంకితం, ఆత్మాంకితం అని రెండు రకాలని ఆచార్య జి. నాగయ్య తెలిపారు. శతకమంతా ఒకే ఛందస్సులో ఉండాలి. శతకంలోని పద్యాలు స్వయం సంపూర్ణాలు. అంటే ఏ పద్యానికి ఆ పద్యం స్వతంత్రమైనదే. శతకంలో కథ ఉండదు. కాబట్టి కవి తన అభిప్రాయాల్ని స్వేచ్ఛగా చెప్పే అవకాశం ఉంటుంది. శతక రచనను సంస్కృత అలంకార శాస్త్ర గ్రంథాలలో అల్ప రచనగా, అనిబద్ధ రచనగా చాటుపద్యరచనగా భావించారు. స్వరూప స్వభావాలను బట్టి, వస్తువును బట్టి తెలుగులో అనేక శతకాలు వెలువడ్డాయి.

ప్రశ్నలు :

(i) శతకానికి నిర్వచనం

(అ) సహస్ర సంఖ్య కలది

(ఆ) దశ సంఖ్య కలది

(ఇ) శత సంఖ్య కలది

(ఈ) అర్ధశత సంఖ్య కలది

(ii) శతకం ప్రధానంగా ఏ రూపానికి చెందినది ?

(అ) వచన రూపం

(ఆ) పద్య రూపం

(ఇ) గద్య రూపం

(ఈ) పై మూడూ కావు

(iii) ఆత్మాంకితం అన్నది

(అ) మకుటం

(ఆ) పాదం

(ఇ) ఛందస్సు

(ఈ) ప్రాసనియమం

(iv) శతకంలోని పద్యాలు

(అ) అస్వతంత్రమైనవి

(ఆ) పరతంత్రమైనవి

(ఇ) స్వతంత్రమైనవి

(ఈ) పరాధీనమైనవి

(v) శతక రచనను అల్పరచనగా భావించిన శాస్త్రం

(అ) ప్రాకృత వ్యాకరణ శాస్త్రం

(ఆ) సంస్కృత అలంకార శాస్త్రం

(ఇ) ప్రాకృత కవితా శాస్త్రం

(ఈ) సంస్కృత విజ్ఞాన శాస్త్రం

## భాగం బి

**2.** కింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి : *1×6=6*

హైదరాబాదులో నివసిస్తున్న నిర్మల స్వాతంత్ర్యదినోత్సవ పెరేడ్‌లో పాల్గొన్నపుడు తనకు కలిగిన అనుభవాలను వివరిస్తూ అమలాపురంలో ఉంటున్న తన సోదరి నర్మదకు రాసే లేఖ.

**3.** కింది వాటిలో ఏదేని ఒక దానిని గురించి రెండు వందల పదాలకు మించకుండా వ్యాసం రాయండి : *1×8=8*

(i) ప్రపంచ శాంతి

(ii) నదీ జలాల సంరక్షణ

(iii) విజ్ఞాన యాత్రలు

## భాగం సి

4. ఈ కింది పద్యపాదానికి గణవిభజన చేసి దిగువ ఇచ్చిన ప్రశ్నలకు కింది జవాబులలో సరైన దానిని ఎన్నుకొని రాయండి :

"ఆలున్ బిడ్డలు తల్లిదండ్రులు ధనంబంచున్మహాబంధనం" 4×

ప్రశ్నలు :

(i) పై పద్యపాదం ఏ వృత్తజాతికి చెందింది ?

(అ) మత్తేభం

(ఆ) ఉత్పలమాల

(ఇ) చంపకమాల

(ఈ) శార్దూలం

(ii) పై పద్యపాదంలోని అక్షరాల సంఖ్య

(అ) 19

(ఆ) 21

(ఇ) 20

(ఈ) 22

(iii) పై పద్యపాదంలోని గణాలు

(అ) స భ ర న మ య వ

(ఆ) భ ర న భ భ ర వ

(ఇ) మ స జ స త త గ

(ఈ) న జ భ జ జ జ ర

(iv) యతి స్థానం ఎన్నో అక్షరం ?

(అ) 14 వ అక్షరం

(ఆ) 13 వ అక్షరం

(ఇ) 11 వ అక్షరం

(ఈ) 12 వ అక్షరం

**5.** కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *4×1=4*

(i) గోరంతను కొండంతలుగా వర్ణించడమే :

(అ) ఉపమాలంకారం

(ఆ) క్రమాలంకారం

(ఇ) అతిశయోక్తి అలంకారం

(ఈ) స్వభావోక్తి అలంకారం

(ii) అర్థాంతరాన్యాస అలంకార లక్షణం

(అ) సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతో సమర్థించుట

(ఆ) విశేష వాక్యాన్ని విశేష వాక్యంతో సమర్థించుట

(ఇ) సామాన్య వాక్యాన్ని సామాన్య వాక్యంతో సమర్థించుట

(ఈ) సామాన్య వాక్యాన్ని విశేష వాక్యంతో పోల్చుట

(iii) క్రమాలంకారానికి మరొక పేరు :

(అ) యథాక్రమాలంకారం

(ఆ) యథా సంఖ్యాలంకారం

(ఇ) అంత్యానుప్రాసాలంకారం

(ఈ) ఛేకాను ప్రాసాలంకారం

(iv) ఉపమాలంకారంలో ఉండేది :

(అ) శ్లేష

(ఆ) భేదం

(ఇ) సమర్థన

(ఈ) పోలిక

6. కింద ఇచ్చిన ప్రశ్నల దిగువ జవాబులలో సరైనది ఎన్నుకొని రాయండి : *4×1=4*

(i) ద్విరుక్తము అంటే :

(అ) సంయుక్తాక్షరం

(ఆ) ద్విత్వాక్షరం

(ఇ) సంశ్లేషాక్షరం

(ఈ) అక్షరం

(ii) పరుషాలు అంటే :

(అ) గ జ డ ద బ

(ఆ) క చ ట త ప

(ఇ) గ స డ ద వ

(ఈ) ప ఫ బ భ మ

(iii) గసడదవా దేశ సంధికి ఉదా :

(అ) పాడిపంటలు

(ఆ) ఆలుమగలు

(ఇ) కూరగాయలు

(ఈ) రాధాకృష్ణులు

(iv) ప్రథమా విభక్తి ప్రత్యయాలు :

(అ) అందున్, నన్

(ఆ) కిన్, కున్, యొక్క

(ఇ) కు, డు, ము, లు

(ఈ) డు, ము, వు, లు

**7.** కింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి, సొంత వాక్య ప్రయోగం చేయండి : *2×2=4*

(అ) ఆరునూరైనా

(ఆ) ఒరవడిదిద్దు

(ఇ) కొంగజపం

(ఈ) ఇంచుమించు

**8.** కింది వాటిలో రెండు సామెతలకు అర్థాలు రాయండి : *2×1=2*

(i) ఏ ఎండకా గొడుగు పట్టినట్లు

(ii) చింత చచ్చినా పులుపు చావదు

(iii) అగ్నిలో ఆజ్యం పోసినట్లు

(iv) గుడ్డికన్నా మెల్ల మేలు

## భాగం డి

**9.** ఈ కింది వానిలో ఒక ప్రశ్నకు జవాబు రాయండి : *1×4=4*

(i) రోషనార నాటక ప్రదర్శనలో రసాభాస పరిస్థితిని స్థానం వారు ఎలా సరిదిద్దారు ?

(ii) అంబేడ్కర్ ఆరాధ్యదేవతలు గురించి తెలుపండి.

**10.** ఈ కింది వానిలో ఒక ప్రశ్నకు క్లుప్తంగా జవాబు రాయండి : *1×2=2*

(i) అంబేడ్కర్ 'సమయానికి' ఇచ్చిన ప్రాధాన్యం ఎటువంటిది ?

(ii) 'తన తండ్రి చదువుకోని' జ్ఞాని అని లక్ష్మీబాయికి ఎందుకు అనిపించింది ?

**11.** కింది వాటిలో రెండింటికి అర్థ సందర్భాలు రాయండి : *2×3=6*

(i) కాని రాక తప్పింది కాదు

(ii) ఆ పేరంటే నాకెంతో ఇష్టం ఇప్పటికీ

(iii) స్వయంకృషి, ఆత్మ విశ్వాసం మానవుని మనుగడకు అత్యంతావశ్యకాలు

(iv) పదేళ్లకే మాకెన్నో విషయాలు తెలిసేవి

**12.** కింది పద్యాల్లో ఒక దానికి ప్రతిపదార్థం రాయండి : *1×8=8*

(i) ఉరుతర పర్వతాగ్రమున నుండి దృఢంబగు ఱాతిమీద స
త్వరముగ త్రెళ్ళికాయము హతంబుగ చేయుటమేలు, గాలిమే
పరిదొరవాత కేలిడుటబాగు, హుతాశన మధ్య పాతమున్
వరమగు, చారుశీల గుణవర్జన మర్థము కాదు చూడగన్.

(ii) ఈ పరతంత్రజీవనము నెట్లు భరింతురు విశ్వమెల్ల ను
ద్దీపితమై స్వతంత్రత కతీవకృషిం దలఁదాల్చి మానరే
ఖాపరిపుష్ట మయ్యెఁద్రిజగంబుల గెల్చినవారిబిడ్డలీ
యాపద నుందురా సమయమైనది లెండిఁక భారత ప్రజల్ !

**13.** కింది వాటిలో ఒక ప్రశ్నకు సమాధానం రాయండి : *1×4=4*

(i) ఓరుగల్లు గొప్పతనం ఏమిటి ?

(ii) జీవితంలో 'స్ట్రీట్‌చిల్డ్రన్' పడుతున్న సంఘర్షణను వివరించండి.

**14.** ఈ కింది వాటిలో రెండింటికి సందర్భవ్యాఖ్యలు రాయండి : *2×3=6*

(i) పెక్కురు పొట్టకూటికిది వేషమయా !

(ii) సంగరము సేయుడు త్రోయుడు మాతృ దుఃఖమున్

(iii) విక్రమము వెడలినటు రూపెత్తి

(iv) ఎవరున్నారు అడగడానికి

**15.** ఈ కింది వాటిలో ఒక ప్రశ్నకు వ్యాసరూప సమాధానం రాయండి : *1×8=8*

(i) మార్సెల్సు లోని హోటల్‌లో పార్వతీశం అనుభవాలను వివరించండి.

(ii) 'కొలంబో' నుండి పార్వతీశం తండ్రికి ఏమని ఉత్తరం రాశాడు ?

(iii) పార్వతీశం వ్యక్తిత్వం ఎలాంటిది ?